# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం



మెడల్స్ అందుకుంటున్న బల్లికురవ కేజీబీవీ బాలికలు



నగదు ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న సంతమాగులూరు విద్యార్థిని



పురస్కారం అందుకుంటున్న వలపర్ల పాఠశాల విద్యార్థి సుప్రజ, హెచ్ఎం



అవార్డులు అందుకుంటున్న చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు

- 'జగనన్న ఆణిముత్యాలకు విద్యార్థుల ఎంపిక
- నగదు, మెడల్, సర్టిఫికెట్

**సంతమాగులూరు (అద్దంకి)/బల్లికురవ:** సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అధికారులు, నాయకులు పేర్కొన్నారు. పది, ఇంటర్‌లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం జిల్లా కేంద్ర బాపట్లలో 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సాంఘికశాఖ మంత్రి మేరుగు నాగార్జున, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే కరణం బలరాం, ఎమ్మెల్సీ పోతుల సునీత వైఎస్సార్ సీపీ నేతలు బీసీహెచ్ గరటయ్య, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, జేసీ శ్రీధర్, ఆర్జేడీ సుబ్బారావు, డీఈవో రామారావు, తదిరులు హాజరై విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. పదిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 50 వేల నగదు, మెడల్స్, సర్టిఫికెట్లు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.30 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు అందించారు. ఇంటర్ నాలుగు గ్రూపుల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు చెరో రూ.50 వేల నగదు, మెడల్, సర్టిఫికెట్ అందించారు.

బల్లికురవ కళాశాలలో ఎంఈసీ గ్రూపులో కే శ్రీవల్లి, పదో తరగతిలో జిల్లాస్థాయిలో రెండో స్థానంలో నిలిచిన ఎస్ సింధుబాయి, మూడోస్థాయిలో నిలిచిన జీ. పావని పద్మ పురస్కారాలు అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, జెడ్పీటీసీ చింతల అంజలి, ప్రిన్సిపల్ కె. సరళ కుమారి, సర్పంచ్‌లు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, తహసీల్దార్ జీవీసుబ్బారెడ్డి , ఎంఈవో బీ వీరరాఘవయ్య అభినందనలు తెలిపారు. సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నవ్య లక్ష్మి తృతీయ బహుమతి అందుకుంది.

**మార్టూరు:** మండలంలోని వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పోలిశెట్టి సుప్రజ మొదటి బహుమతి అందుకుంది. త్వరలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందినందుకుగాను రూ .75 వేలు నగదు పురస్కారం అందుకోనున్నట్లు హెచ్ఎం నిర్మల తెలిపారు.

**మెరిసిన ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు..**

**చీరాల అర్బన్:** 2022–23లో జిల్లా స్థాయిలో చీరాల ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని ప్రిన్సిపాల్ జే.సరళ అన్నారు. ఇంటర్మీడియట్ నుంచి డి.దేవసాగర్ (ఎంపీసీ), ఎస్.పూర్ణిమ హిమవర్షిణి (సీఈసీ), టి.జాహ్నవి (బైపీసీ)లు ఎంపికయ్యారు. పదోతరగతిలో మొదటి బహుమతి జి.నోమశ్రీ, రెండో స్థానం ఎస్‌కె సాహిల్, మూడో బహుమతి బి.వెన్నెల నిలిచి నగదు బహుమతి, షీల్డ్‌ను అందుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



నగదు ప్రోత్సాహకం అందుకుంటున్న విద్యార్థిని నాగసుప్రియ

**చినగంజాం:** చినగంజాం కస్తూర్బా బాలికా విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివిన కోటి నాగసుప్రియకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించడంతో అవార్డు ప్రదానం చేశారు. కస్తూర్బా బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారి సుమాంజలికి శాలువా కప్పి షీల్డ్ ప్రధానం చేశారు.

## ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసిన ప్రభుత్వం

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



వృద్ధురాలికి పథకాలు వివరించి నమస్కరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**మేదరమెట్ల:** ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చలేదని.. చెప్పింది చేసే ఏకైక సీఎం మన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడే అని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం సచివాలయ పరిధి యర్రబాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన చైర్మన్ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. సంక్షేమ పథకాలకు చెందిన బుక్‌లెట్లను ప్రజలకు పంచుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో సర్పంచ్ బలిమూరి నాగరాజు, మండల నాయకులు, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్



మహిళకు సంక్షేమ క్యాలండర్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

**వేటపాలెం:** సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవీఎస్ శర్మ, ఏపీఎం శ్రీనివాసులు, ఆర్‌బీకే చైర్మన్ పీ శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, పులి బుజ్జి, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, బొమ్మిడి నాగరాజు, మల్లవరపు హనుమంతు, ఆతిన సురేష్, పులి తిరుపతిరావు, సూరగాని పిచియ్య గౌడ్ , ఏ నాగార్జున, గవిని శ్రీనివాసరావు, ఆతిన కృష్ణ మూర్తి, కే శివ రామయ్య, పిట్లు శ్రీనివాసరావు, పులి వెంకట్రావు, కర్నేటి వెంకట ప్రసాద్, ఎరిపిల్ల రమణ, బుర్ల సాంబశివరావు, గొల్లకారం సాంబశివరావు, అబ్రహం, మచ్చా సువార్త, ఆవుల అశోక్, గడ్డం శ్రీను, దావలి వాసు, బుర్ల శివ, మించాల సాంబశివరావు, మల్లెల లలిత రాజశేఖర్, సెక్రటరీ పూర్ణిమా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన




విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

**చీరాల అర్బన్:** ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా గౌతమి విద్యాసంస్థలు విద్యాబోధన చేస్తుందని గౌతమి జూనియర్ కాలేజి మేనేజింగ్ డైరెక్టర్ ఎంసిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కాలేజీ క్యాంపస్‌లో ఎంఏపీసెట్‌లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫలితాల్లో జీవీ కార్తికేయ 2758వ ర్యాంకు, కె.లాస్య 4686, టి.హారిక 4719, ఎ.నాగలహరి 5308, వై.సాయిహనుమారెడ్డి 6780 ర్యాంకులను సాధించారన్నారు. అలానే 20 వేల లోపు మొత్తం 24 మంది విద్యార్థులు సాధించారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రోన్ల వినియోగంతో డబ్బు ఆదా



డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**మార్టూరు:** వ్యవసాయ రంగంలో రైతులు కూలీల కొరత, ఖర్చును అధిగమించడం కోసం డ్రోన్‌ల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుందని మార్టూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు కేవీ శ్రీనివాసరావు అన్నారు. మార్టూరు, అద్దంకి, పర్చూరు సబ్ డివిజన్‌ల పరిధిలోని 10 మండలాలకు చెందిన రైతులు, వ్యవసాయ సిబ్బంది శనివారం మార్టూరులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నలుగురు లేక ఐదుగురు రైతులు గ్రూపుగా ఏర్పడితే 40 శాతం రాయితీతో డ్రోన్‌లు సరఫరా చేస్తామని, గ్రూపులో ఒకరు తప్పనిసరిగా కనీస విద్యార్హత ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మండలి చైర్మన్ పీ. సత్యనారాయణ, పర్చూరు ఏడీఏ మోహనరావు, గరుడ ఏరో స్పేస్ డీలర్ మాధవరావు రైతులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం



విత్తనశుద్ధి చేస్తున్న అధికారులు

**వేటపాలెం:** రైతులు ఖరీఫ్ పంటలు సాగుకు ముందుగా పచ్చిరొట్ట విత్తనాలు భూమిలో చల్లుకోవడం ద్వారా భూమి సారవంతం చేసుకోవచ్చని ఏవో ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండలంలోని పందిళ్లపల్లిలో పచ్చిరొట్ట విత్తనాలను విత్తనశుద్ధి చేసి పొలంలో శనివారం చల్లారు. విత్తనాలు మొలకెత్తిన తరువాత నెలరోజుల వ్యవధిలో పైరును పొలంలో కలియదున్నడం వల్ల భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఈ భారతి, సుధాకర్‌రావు, అనూరాధ, వీఏఏ చెన్నయ్య, వీహెచ్ఏ రాజేష్, రైతులు పాల్గొన్నారు.

### రేపు పౌరాణిక నాటకం ప్రదర్శన

**చీరాల టౌన్:** మండలంలోని పాతచీరాల గ్రామంలో కొలువైన శ్రీదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామి కల్యాణోత్సవం, వార్షిక తిరునాళ్ల పురస్కరించుకుని సోమవారం రాత్రి పాతచీరాల గ్రామంలో పౌరాణిక నాటకాన్ని ప్రదర్శిస్తున్నామని గ్రామ పెద్దకాపులు శనివారం తెలిపారు. శ్రీనివాస బ్రహ్మం నాటక భజన సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటకానికి అధికసంఖ్యలో భక్తులు హాజరుకావాలని కమిటీ ప్రతినిధులు ప్రకటనలో కోరారు.

### నేడు శ్రీభ్రమర గ్రోత్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ

**చీరాల:** రియల్ ఎస్టేట్ రంగంలో సమూలమైన మార్పులు చేపట్టి, వినూత్న ఆలోచనలతో అద్భుతమైన వెంచర్లతో గృహ నిర్మాణ రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న శ్రీభ్రమర టౌన్‌షిప్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మేదరమెట్లలో భ్రమర గ్రోత్ సిటీ పేరుతో చేపట్టిన ప్రాజెక్టుకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరిస్తున్నట్లు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గళ్లా రామచంద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 ప్రాజెక్టులతో కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో రాష్ట్రంలోనే ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచిందన్నారు. గడచిన ఏడు సంవత్సరాల్లో ఏడువేల కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చిందన్నారు.

## ప్రైవేటు స్కూళ్లకు దీటుగా విద్యాబోధన



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

**వేటపాలెం:** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు భవనం రాణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కఠారివారిపాలెం మండలం పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ, సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని మౌలిక వసతుల కల్పనతోపాటు, ఆంగ్ల మాధ్యమంలో చదువుకొనే అవకాశం కల్పించారని తెలిపారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, నోట్ పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, టై వంటి అన్ని ఉచితంగా అందించారని చెప్పారు. పాఠశాల్లో నూతన అడ్మిషన్‌లు ప్రారంభం అయ్యాయని, తల్లిదండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ అజయ్‌బాబు, ఎం షీలాదేవి, జ రవీంద్రబాబు, కట్టా సుబ్బారావు, జే సుబ్బారావు, జీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.